

# కబీర్ జ్ఞానదీపికలు

## - గాయత్రి

తొలి పలుకు

భారతీయ తాత్త్విక చరిత్రలో, ఆసక్తికలిగించే వ్యక్తిత్త్వాలలో, కబీరు ఒకరు. శరీరాడంబరాలను తృణీకరించినప్పటికీ, ఆయన సన్యాసి కాదు, గృహస్థుడే. గృహస్థ జీవన ప్రాశస్త్యాన్ని, అది ప్రేమ, ముక్తికి అందిచే అవకాశాలనీ, పరమోత్కృష్టమైన సత్యాన్ని పొందాలనే మానవ తృష్ణ తీరే రంగస్థలంగా తన గీతాలలో అభివర్ణించాడు. తన జీవితపు తొలినాళ్ళలోనే హిందూ సాధువైన రామనందులకు శిష్యుడైనారు. ఆధ్యాత్మిక సాధనలో అత్యున్నత శిఖరాలు అధిష్ఠించి, ఆ సాధనా క్రమంలో తను పొందిన అనుభూతులను తన మాతృ భాష హిందీలో గీతాగానాలాలపించేవారు. అలా పాడుకొన్న ఎన్నో గీతాలను భారతీయ ఆధ్యాత్మికలోకం ప్రోది చేసుకొని హృదయాలలో దాచుకొన్నది. అటువంటి గీతాలలో ఒక 100 గీతాలను విశ్వకవీంద్రులైన రవీంద్రనాథ్ ఠాగూర్ వారు ఎన్నుకొని, ఆంగ్ల భాషలోని అనువాదం చేశారు. రవీంద్రులపై ఈ గీతాల ప్రభావమెంతగా ఉన్నదో ఈ అనువాదాన్ని చదివితే అర్థమౌతుంది. ఆయన గీతాంజలి గీతాలకు ఒక విధంగా కబీరు తత్త్వచింతనే ప్రేరణయేమో అనిపిస్తుంది. ఈ ఆంగ్ల అనువాదాన్ని ఆధారం చేసుకొని, ప్రస్తుత అనువాదం తెనుగులో చేయబడ్డది.

కబీరు గీతాలు భక్తి భావకుసుమాలే కాదు, అధ్యాత్మిక భావనా శక్తి తరంగాలు కూడా. సర్వవ్యాపకుడైన పరమాత్మకు పరిమిత దృక్పథంతో అవధులనేర్పరచడం అంగీకారం కాదాయనకు. పరిమితుడైన మానవుడు అపరిమితుడైన పరమాత్మను దర్శించే క్రమంలో ఏర్పడే అవరోధాలను ఎలా అధిగమించాలో ప్రకటించారు. అనేక యోగ సాధనా రహస్యాలనుకూడా సరళీకరించి గీతాలుగా మలచాడు. భగవదారాధనంలో తాను ప్రేయసిగా, సతిగా, దాసునిగా, ఫకీరుగా, పశువుగా, పక్షిగా, నదిగా అనేక రూపాలుగా మారిపోయి, పరంధాముణ్ణి ప్రియునిగా, ప్రభువుగా సేవిస్తారు. తను మాత్రమే తరించాలనికాదు, తన అనుభవాలను తోటి మానవులతో పంచుకొంటూ, ఉత్తేజపరుస్తూ గీతా ప్రస్థానం చేశారు. ఎంత చిన్ని చిన్ని సున్నితమైన భావనలో, ఎంత మధురమైన అనుభూతులో ఆయన పాటల పూదోటలో పరిమళించాయి. పరమాత్మపై ఊహాగానాలు అవసరంలేదు, ప్రయత్నిస్తే సత్యానుభూతి అంతరంగంలోనే సాధ్యమౌతుందంటారు. సాధనామార్గంలో గురువు పాత్రపై అపారమైన నమ్మకముందాయనకు. సద్గురువుల ఉపేక్షను సహింపడాయన. తన గురువులైన రామానందులపై ఎన్ని మార్లో కృతజ్ఞతాపూర్వక భక్తిని చాటుకొన్నారు.

సద్గురువులు శ్రీ శృంగేరి శ్రీ శారదాపీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి పాదపద్మాలు సేవించుకొన్న తరువాత ప్రచోదనమొందిన మనస్సుతో గురు అనుగ్రహానుపాత్రంగా చేసిన తొలి కవితానువాద సంకల్పమిది. గురుదైవానికి కృతిపురస్కరంగా నమస్సుమాంజలులర్పిస్తున్నా. పడుతూ, లేస్తూన్న తరంగాల్లాంటి జీవితంలో ఇది ఒక ఆధారం. ఇది మరిన్ని ఆరాధనా కుసుమాలను వికసింపచేస్తే, జీవితం ధన్యమైనట్లే.

నను గన్నతల్లి, నా అభ్యుదయమే తన జీవిత సర్వస్వంగా అనుదినం ఆకాంక్షించే, మా యమ్మ సీతామహాలక్ష్మికి ఈ కవనం అంకితం చేస్తున్నా.

ఈ అనువాదాన్ని తమ "కౌముది" ప్రముఖ అంతర్జాల తెలుసు మాసపత్రికలో ధారావాహికంగా ప్రచురించేందుకు అంగీకరించిన మిత్రులు శ్రీ కిరణ్ ప్రభ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలావిష్కరిస్తూ,

'గాయత్రి'

(గత సంచిక నుంచి కొనసాగింపు)

## LIX

I. 52. *khasm na cînhai bâwari*

O MAN, if thou dost not know thine own Lord, whereof art thou so proud?
Put thy cleverness away: mere words shall never unite thee to Him.
Do not deceive thyself with the witness of the Scriptures:
Love is something other than this, and he who has sought it truly has found it.

నీ ప్రభువు నెరుగని నీకెందుకు అతిశయం?
మేథస్సును వదిలేయి
వాక్కులు నిన్నతనితో ఏకంచేయలేవు
శాస్త్ర ప్రమాణాలతో నిన్ను నీవు మోసంచేసుకోకు
ప్రేమ ఇందుకు భిన్నం
నిజంగా కోరేవానికే ‘అది’ లభ్యం

## LX

I. 56. *sukh sindh kî sair kâ*

THE savour of wandering in the ocean of deathless life has rid me of all my asking: {p. 105}
As the tree is in the seed, so all diseases are in this asking.

మరణాతీత జీవసంద్రంలో పరిభ్రమించే నేను
సందేహాల నుండి విడివడ్డా
విత్తనంలో వృక్షంలా
రుగ్మతలన్నీ సందేహాలలోనే

## LXI

I. 48. *sukh sâgar men̲ âïke*

WHEN at last you are come to the ocean of happiness, do not go back thirsty.

Wake, foolish man! for Death stalks you. Here is pure water before you; drink it at every breath.

Do not follow the mirage on foot, but thirst for the nectar;

Dhruva, Prahlad, and Shukadeva have drunk of it, and also Raidas has tasted it:

The saints are drunk with love, their thirst is for love.

Kabîr says: "Listen to me, brother! The nest of fear is broken.

Not for a moment have you come face to face with the world: {p. 106}

You are weaving your bondage of falsehood, your words are full of deception:

With the load of desires which you. hold on your head, how can you be light?"

Kabîr says: "Keep within you truth, detachment, and love."

ఆనంద సాగరం చేరాక
దప్పికతో తిరిగి వెళ్లవు
లే! మూర్ఖుడా! మృత్యువు వెంబడిస్తోంది
శుద్ధ జలాల్ని ప్రతి శ్వాసలో పానంచేయి
ఎండమావికి పరుగులెత్తకు
అమృతానికై దాహార్తిపడు
ధృవుడు, ప్రహ్లాదుడు, శుకదేవుడు, రైదాసు
ఆ మాధుర్యాన్ని చవిచూశారు
ఋషులు ఆరాధనా మైకంతో
వారి దాహార్తి ప్రేమకోసమే
కబీరు అంటాడు
"నా మాట విను సోదరా, భయంగూడు చెదిరింది."
ఒక్క క్షణమూ, ప్రపంచం నీ ముఖాముఖిన లేదు
అసత్య బంధనాలల్లుకొన్నావు, వాక్కులు మోసపూరితాలు
కోరికల భారంతో బరువెక్కిన శిరస్సు తేలికయ్యేదెలా?
కబీరు అంటాడు
"సత్యాన్ని, వైరాగ్యాన్ని, ప్రేమను నీలో పరిరక్షించు."

## LXII

I. 35. *satî ko kaun s'ikhâwtâ hai*

WHO has ever taught the widowed wife to burn herself on the pyre of her dead husband?
And who has ever taught love to find bliss in renunciation?

సతీ సహగమనాన్నెవరైనా నిర్దేశించారా?
ప్రేమకు త్యాగంలోనే పరమానందమని ఎవరైనా బోధించారా?

## LXIII

I. 39. *are man, dhîraj kâhe na dharai*

WHY so impatient, my heart?
He who watches over birds, beasts, and insects, {p. 107}
He who cared for you whilst you were yet in your mother's womb,
Shall He not care for you now that you are come forth?
Oh my heart, how could you turn from the smile of your Lord and wander so far from Him?
You have left Your Beloved and are thinking of others: and this is why all your work is in vain.

మనసా, ఎందుకీ అసహనం?
పక్షుల, మృగాల, కీటకాల 'జాగర్తి'
మాతృగర్భంలో నీ 'పరిరక్షకుడు'
నిన్నిప్పుడు ఉపేక్షిస్తాడా!
ఓ మనసా!
'ప్రభువు' చిరునగవు నుండి సుదూరంగా సాగడం సాధ్యమా?
'ప్రియుణ్ణి' వదిలేసి ఇతరాలను విచారిస్తున్నావు
అందుకే నీ ప్రయత్నాలన్నీ వృథా.

## LXIV

I. 117. *sâîn se lagan kathin hai, bhâî*

NOW hard it is to meet my Lord!

The rain-bird wails in thirst for the rain: almost she dies of her longing, yet she would have none other water than the rain.

Drawn by the love of music, the deer moves forward: she dies as she listens to the music, yet she shrinks not in fear. {p. 108}

The widowed wife sits by the body of her dead husband: she is not afraid of the fire.

Put away all fear for this poor body.

ఎంత కష్టమో! నా ప్రభువుతో కలయిక
వర్షించే నీటికై చకోరం ఎదురుచూపు
ఆ ఆర్తితోనే మృత్యువు అంచుదాకా
అయినా, వర్షపు చుక్క మినహా కోరదు మరేమీ
ప్రేమాగానంకై తనువే చాలిస్తుంది కృష్ణజింక
అయినా, భయంతో వణికిపోదు
భర్త మృతదేహం పక్కనున్న సతి
అగ్నికి చలించదు
తనువు గురించిన భయాన్ని వదిలించుకో

## LXV

I. 22. *jab main bhûlâ, re bhâî*

O BROTHER! when I was forgetful, my true Guru showed me the Way.

Then I left off all rites and ceremonies, I bathed no more in the holy water:

Then I learned that it was I alone who was mad, and the whole world beside me was sane; and I had disturbed these wise people.

From that time forth I knew no more how to roll in the dust in obeisance:

I do not ring the temple bell:

I do not set the idol on its throne: {p. 109}

I do not worship the image with flowers.

It is not the austerities that mortify the flesh which are pleasing to the Lord,

When you leave off your clothes and kill your senses, you do not please the Lord:

The man who is kind and who practises righteousness, who remains passive amidst the affairs of the world, who considers all creatures on earth as his own self,

He attains the Immortal Being, the true God is ever with him.

Kabîr says: "He attains the true Name whose words are pure, and who is free from pride and conceit."

ఓ సోదరా, మరపైన నాకు
తోవ చూపింది సద్గురువు
క్రతువులు, యజ్ఞాలూ విడిచా నప్పుడే
పుణ్యతీర్థ స్నానాలు లేవిక
నేనొక్కడనే పిచ్చివాడనని తెలిసింది
నా వెనుక ప్రపంచమంతా తెలివైనది
పండితుల్ని ఆందోళన పరిచా
ఆలయంలో గంట మ్రోగించ లేదు
విగ్రహాలను పీఠంపై ప్రతిష్ఠించనూ లేదు
కుసుమాలతో ప్రతిమారాధనమూ లేదు
శరీరాన్ని శుష్కించే కఠోరోపాసనలు
'ప్రభువు'కు ప్రీతి కలిగించవు
వస్త్రత్యాగంతో, ఇంద్రియాల అదుపుతో
'ప్రభువు'ను తృప్తి పరచలేవు
దయ, ఋజుత్త్వం కల్గి ప్రాపంచిక కార్యంలో నిశ్చలుడై
సర్వభూతాంతరాత్ముడైన వానికే శాశ్వతత్త్వం
దైవమాతనితోనే ఎల్లప్పుడూ
కబీరు అంటాడు
"పవిత్ర వాక్కులతో, మోస గర్వ రహితునకే నిజనామ ధామం."

## LXVI

I. 20. *man na rangâye*

THE Yogi dyes his garments, instead of dyeing his mind in the colours of love: {p. 110}
He sits within the temple of the Lord, leaving Brahma to worship a stone.
He pierces holes in his ears, he has a great beard and matted locks, he looks like a goat:
He goes forth into the wilderness, killing all his desires, and turns himself into an eunuch:
He shaves his head and dyes his garments; he reads the Gîtâ and becomes a mighty talker.
Kabîr says: "You are going to the doors of death, bound hand and foot!"

మనసుకు ప్రేమవర్ణాలద్దకుండా
సన్యాసి వస్త్రాలకు కాషాయాన్నద్దుతున్నాడు
ఆలయాన రాతిని ఆరాధిస్తూ
పరబ్రహ్మాన్ని వదిలేస్తున్నాడు
చెవులకు రంధ్రాలు చేసి, పొడవాటి గడ్డంతో
ముడులు పడిన జడలతో, మేకలా
ఇంద్రియాలనణచి, అరణ్యాల దారిలో
జడునిలా
శిరోముండనం, రంగులద్దిన వస్త్రాలు
గీతాపఠనం, అనర్గళోపన్యాసం
కబీరు అంటాడు
“మృత్యు గహ్వరంలోకి ప్రవేశిస్తున్నావు
చేతులకూ, కాళ్ళకూ సంకెళ్ళతో”

## LXVII

I. 9. *nâ jâne sâhab kaisâ hai*

I DO not know what manner of God is mine.
The Mullah cries aloud to Him: and why? Is your Lord deaf? The subtle anklets that ring on the {p. 111} feet of an insect when it moves are heard of Him.

Tell your beads, paint your forehead with the mark of your God, and wear matted locks long and showy: but a deadly weapon is in your heart, and how shall you have God?

తెలియదు నాకు నా 'ప్రభువు' తత్త్వమేమిటో
ముల్లా బిగ్గరగా అరుస్తున్నాడెందుకో,
నీ 'ప్రభువు' బధిరుడా?
కీటకపు కాలి మువ్వల సున్నితశబ్దం కూడా గ్రాహ్యమతనికి
మంత్రోచ్చారణలు, తిలకధారణలు,
ముడివడిన జటలు, బాహ్యడంబరాలే
హృదయంలో మాత్రం మృత్యుఖడ్గం
దైవాన్ని పొందడమెలా?

## LXVIII

III. 102. *ham se rahâ na jây*

I HEAR the melody of His flute, and I cannot contain myself:
The flower blooms, though it is not spring; and already the bee has received its invitation.
The sky roars and the lightning flashes, the waves arise in my heart,
The rain falls; and my heart longs for my Lord.
Where the rhythm of the world rises and falls, thither my heart has reached: {p. 112}
There the hidden banners are fluttering in the air.
Kabîr says: "My heart is dying, though it lives."

వేణుగాన రవం విన్నంతనే నిలువలేకున్నా
వసంతం రాకుండానే సుమం వికసించింది
తుమ్మెదకు ఆహ్వానమందింది
ఆకాశం ఉరిమింది, మెరుపు మెరిసింది
హృదయంలో తరంగాలెగిసాయి
వర్షిస్తోంది, 'ప్రభువు'కై ఎద వేగిరపడుతోంది
పడిలేచే ప్రపంచ లయ దరికి నా హృదయంచేరింది
అదృశ్య పతాకాలు గాలిలో రెపరెపలాడుతున్నాయి
కబీరు అంటాడు
"నా హృదయం జీవిస్తూ మరణిస్తోంది" (కొనసాగింపు వచ్చే సంచికలో)

COMMENTS